



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931



ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 16 ఎడిటర్ : పాలగోని రాజేష్ ఆదివారం 09 -02-2025 పేజీలు : 8 వెల : 4-00




2లో

## కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మ

4,089 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపు



2లో

## ఆమ్ ఆద్మీ.. అమీర్ బన్‌గయే

- కేజ్రీవాల్ తీరుతో జనంలో గుస్సా
-అందుకే ఆప్ ఘోరంగా ఓటమిపాలు



2లో

## ఢిల్లీ ప్రజలు అభివృద్ధి కోసం బిజెపికి ఓటేశారు

వారికి సెల్యూట్ చేస్తున్నా...ప్రదాని మోడీ



# కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

- బిజెపి ఎమ్మెల్యే వ్యాఖ్యలు దారుణం
- క్షేత్రస్థాయిలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి
- ఆర్ఎస్ ప్రవీణ్ కష్టకాలంలో మనతో కలిశారు
- తెలంగాణ భవన్‌లో కాగజ్‌నగర్ కార్యకర్తల భేటీలో కెటిఆర్

మిగతా 2లో

హైదరాబాద్,సూర్యటుడే న్యూస్

:సిర్పూర్ కాగజ్ నగర్‌ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట తనకు అర్థమైందని.. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్న మనపార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు



# ఢిల్లీ పీఠంపై కమలదళం

- ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం
- ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు
- జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి
- పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
- చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి
- ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ



న్యూఢిల్లీ,సూర్యటుడే న్యూస్

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏర్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పునుస్వాగతిస్తున్నట్లు అరవింద్

మిగతా 2లో

## ఢిల్లీలో అవినీతి ఆప్‌ను చీపురుతో ఊడ్చేశారు

అవినీతికి రాజకీయాల్లో తావు లేదని తేల్చారు

ఢిల్లీ ఫలితాలపై కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు


2లో



## ఆప్ నుంచి..కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి

- ఇది ఢిల్లీ ప్రజలకు ముమ్మాటికీ పండగ రోజే
- ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తాం
- ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ
- జీరోతో పోటీపడ్డ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ
- బిజెపి కార్యాలయంలో విజయోత్సవ సభలో మోడీ

మిగతా 2లో



న్యూఢిల్లీ,సూర్యటుడే న్యూస్

:ఆప్ నుంచి..కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజని అన్నారు.

ఇంతటి విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తామన్నారు. ఢిల్లీలో బీజేపీ విజయం సామాన్యమైనది కాదు.. ఢిల్లీ వికాస్ , విజన్ కోసం ముందు కెళ్తామన్నారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారు. ఢిల్లీ ప్రజల సేవకోసమే బీజేపీ ఉన్నదని అన్నారు. ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ అన్నారు.

## ఢిల్లీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

అవినీతిపై తమ పోరాటం కొనసాగుతుందన్న రాహుల్



న్యూఢిల్లీ,సూర్యటుడే న్యూస్

:ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. ప్రజల తీర్పును గౌరవిస్తామని చెప్పారు. ఢిల్లీ ప్రజల హక్కులు,అభివృద్ధి కోసం కాంగ్రెస్ పోరాడుతుందన్నారు. ఢిల్లీ కాలుష్యం,ధరల పెరుగుదల, అవినీతిపై తమ పోరాటం కొనసాగుందని ట్వీట్ చేశారు.

## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

పెండింగ్‌లో ఉన్న రూ.408.40 కోట్లు చెల్లించండి

ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు భట్టి వినతి

న్యూఢిల్లీ,సూర్యటుడే న్యూస్ : తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సప్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం



కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్లు ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు భట్టి కోరారు

- మిగతా 2లో పేజిలో

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 09 ఫిబ్రవరి 2025

# ఘనంగా గాంధీజీ లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం**

**ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు**



చండూర్ ఫిబ్రవరి 8 (సూర్య టుడే):విద్యార్థులకు స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం ను నిర్వహించినట్లు చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం నాడు గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయు లుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు కలెక్టర్, డీఈవో, ఎంఈఓ లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది. స్వపరిపాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను అందించారు.

ఈ స్వపరిపాలన దినోత్సవం లో సీఎంగా మణిదీప్, ఉపముఖ్యమంత్రిగా గణేష్, విద్యాశాఖ మంత్రిగా అలకనంద, మంత్రులుగా జ్ఞానేశ్వర్, ఓం ప్రకాష్, శివప్రియ, అక్షిత, దివ్య, ప్రతిపక్ష నాయకులుగా వంశీ, ప్రదీప్, అజయ్, ఎమ్మెల్యేలుగా హరీష్, శివాని, దీపిక, కలెక్టర్‌గా నేహశ్రీ, జాయింట్ కలెక్టర్ గా శివాని ,ఆర్డీఓ గా కావ్య, మున్సిపల్ చైర్మన్‌గా అమూల్య, డీఈవోగా భార్గవి, కారస్పాండెం టుగా శృతి, హెచ్ఎం గా పూజ వైష్ణవి, డైరెక్టర్స్ గా రేణుక, హన్సిక, దీక్షిత తమ తమ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసం స్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల మహా ధర్నాను విజయవంతం చేయాలి

-రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి
-రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి
-ఉపాధి హామీ పథకానికి 2 లక్షల కోట్లు కేటాయించాలి
-ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి అన్యాయం
రైతు సంఘం మండల కమిటీ సమావేశం



యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 08): కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాల మహధర్నా ఫిబ్రవరి 10 న ఇంద్ర పార్క్ లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం యాచారం మండల కేంద్రంలో రైతు సంఘం మండల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం ఆయన తప్పు పట్టారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి 86 వేల కోట్లు సరిపోవు అన్నారు. 2 లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు మంత్రులు, 8 మంది పార్లమెంటు సభ్యులు ఉన్నారని గుర్తు చేశారు. ఇద్దరు మంత్రులు తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ ఏమి ఇవ్వకపోవడంతో కేంద్ర మంత్రులపై ఆయన విరుచుకుపడ్డారు. విద్యుత్ రంగాన్ని కూడా ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. సాధారణ ప్రజలపై ధరలు పెంచి మోయలేని పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంపై కక్షపూరితకంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ప్రజాసంఘాలతో ఐక్యంగా కలిసి రావాలని మహాధర్నను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తావు నాయక్, మాజీ సర్పంచ్ భాషయ్య, మాజీ ఉప సర్పంచ్ బొల్గం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ బిజెపి విజయంతో నాంపల్లి మండల కేంద్రంలో సంబరాలు



నాంపల్లి ఫిబ్రవరి 08 (సూర్య టుడే) బిజెపి డిల్లీలో విజయం సాధించిన సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, స్వీట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాంపల్లి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహా మాట్లాడుతూ అందేరా చలేగా.. సూరజ్ నిఖలేగా.. కమల్ ఖిలేగా.. అనే స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి గారి మాటలు ఈరోజు నిజం అయ్యాయి అని ఢిల్లీ గెలవాలి అనే మాట ప్రతి ఒక్కరి నోట వినిపించింది అన్నారు. మాన్య శ్రీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు, గౌరవ హెూం మంత్రి అమిత్ షా గారు, దేశ బిజెపి అధ్యక్షులు జేపీ నడ్డా గారి సారధ్యంలో 26 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో అత్యంత ఘనవిజయం సాధించాం. ఈ విజయం వేల మంది కార్యకర్తల చెమట చుక్కల ప్రతిఫలం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ళ గిరిబాబు, పానగంటి మహేష్,%దీజేవీ% మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, పంగ ఈశ్వర్, భాస్కర్ నాయక్, సీతారాం, మేకల శ్రీకాంత్, శ్రీధర్ రెడ్డి,పరమేష్, లింగస్వామి, ధరం సింగ్, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలవడంతో హర్షం వ్యక్తం చేసిన

**- గండు శ్రీకాంత్ గౌడ్**



చండూర్ ఫిబ్రవరి 8 (సూర్య టుడే): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 27 సంవత్సరాల తర్వాత బిజెపి గెలవడంతో చండూ రు మునిసిపాలిటీ ఓబీసీ అధ్యక్షులు గండు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ అవినీతిలో కూరుకుపోయిన అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వానికి ఢిల్లీ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, దేశమంతటా బీజేపీ గాలి వీస్తోందని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉంటుందని గ్రహించిన ఢిల్లీ ప్రజలు బీజేపీ ని గెలిపించారని, అక్కడి ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**– మంచిరెడ్డి కిషన్ రెడ్డి**




ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 8 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున కాంగ్రెస్ పార్టీకి ప్రజలు స్థానిక సంస్థల ఎనికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు అధ్యక్షతన శాస్త్ర గార్డెన్స్ లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ%ో% కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని అబద్ధపు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రజల ఓట్లతో గెలుపొంది ప్రజలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటూ అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసుల అండదండలతో కాంగ్రెస్ నాయకులు ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, అవసరమైతే పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగుతామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, మాజీ ఎంపీపీ పి.కృపేష్, మాజీ వైస్ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఏనుగు భరత్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రామ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంగిడి భాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు నట్టు జగదీష్, పీఏసిఎస్ చైర్మన్లు మహేందర్ రెడ్డి , వెంకట్ రెడ్డి, నాయకులు మంద సురేష్, మాజీ ఎంపీటీసీలు జ్యోతి, శ్రీశైలం, మాజీ సర్పంచులు యాదగిరి, బల్వంత్ రెడ్డి, అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి దే ఘన విజయం

-70 సీట్లలో 48 బిజెపి కైవాసం
-మోదీ నాయకత్వం లో బిజెపి శ్రేణుల జోష్
-యాచారంలో బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవం
-మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్



యాచారం సూర్య న్యూస్ (ఫిబ్రవరి 08): ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో 70 సీట్లకు 48 బిజెపి ఘన విజయం సాధించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఢిల్లీలో ఘనవిజయం సాధించడం యాచారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీంద్ర ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రధానమంత్రి మోడీ, చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మోడీ నాయకత్వంలో బిజెపికి దేశ ప్రజలు పట్టం కట్టడం శుభ పరిణామమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలందరూ బిజెపి కమలం గుర్తును గెలిపించాలని కోరారు. పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలలో ఉండి పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పగుడాల శ్రీశైలం, పుప్పాల శాంతి కుమార్, మాజీ సర్పంచ్ రాయి కంటి విజయ్ కుమార్, పల్లపు నరేష్, బీజేవైఎం జిల్లా నాయకులు గొరిగే బీరప్ప, మోహన్దిక ర్, నారీమల్ల రమేష్, నాయిని పాండురంగారెడ్డి, వీరబొమ్మల శ్రీనివాస్ గుప్త, ఉపాధ్యక్షులు పత్తి రాజు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, గుడ్డు బాషయ్య, రమేష్ ముదిరాజు, కట్టెల నరసింహ, ఎడెల్లి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 8శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం, నార్సింగ్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలు, ఇతర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున సిలబస్ పూర్తి చేసి పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు




నిర్వహించాలని అన్నారు. పదవ తరగతిలో నూటికి నూరు శాతం విద్యార్థులందరూ అత్యుత్తమ గ్రేడ్లతో ఉత్తీర్ణత సాధించేలా నాణ్యమైన బోధన అందించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ వెంట నర్సింగ్ మున్సిపల్ కమిషనర్, తదితరులు ఉన్నారు

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 09 ఫిబ్రవరి 2025

# విద్యార్థులు చదువుతో పాటు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

## మండల విద్యాధికారి నీరుడు అంజయ్య

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 8 చింతపల్లి మండల మండలంలోని గడియ గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి అంజయ్య పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతో పాటు సత్ర్పవర్తన కలిగి ఏకాగ్రతతో కష్టపడి చదవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పిఆర్ఆర్ ఫౌండేషన్ విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ





పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థుల కోసం లాస్ట్ మినిట్ ఇలాంటి రివిజన్ బుక్ విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థుల అభివృద్ధి కోసం ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు ఇలాంటి ఆలోచన చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఫౌండేషన్ మరింత అభివృద్ధి చెంది విద్యతోపాటు విద్యార్థుల సామాజిక మార్పు పైన అనేక కార్యక్రమాలు కూడా నిర్వహించాలని అన్నారు.అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వింజమూరులో విద్యార్థులకు అందించిన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి విషయ నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ విద్యార్థులు రివిజన్ చేసి మంచి మార్కులు సాధించి గమ్యం వైపు ప్రయాణించాలని అన్నారు. విద్యకు పేదరికం తేడా లేదని నైపుణ్యం ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సులువుగా సాధించవచ్చని దానికోసం విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరాలంటే ఇష్టంగా చదివి చరిత్రను సృష్టించే వారిలాగా తయారు కావాలని అన్నారు. విద్యార్థులు కలలు కనాలి వాటిని సహకారం చేసుకునే దిశగా పయనించాలని దాని కోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని, గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రారంభమైన ఫౌండేషన్ 500 పుస్తకాలతో ప్రారంభమై నేడు 3000 పైచిలుకు మెటీరియల్ తో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలో కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసుకుని పంపిణీ చేయడం జరుగుతుం దని భవిష్యత్తులో విద్యార్థులు ఇచ్చే ఫలితాలను బట్టి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాలలో ప్రత్యక్షంగా పరోక్షంగా చాలామంది మేధావులు ఉద్యోగస్తులు ప్రోత్సానం దిస్తున్నందుకు వారికి ఈసందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండు రంగారావు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల విద్యాధికారి అంజయ్య పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యా యులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, వాణి, శ్రీలత,వి ంజమూరు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఎం డి మొహమ్మద్దీన్, లక్ష్మీకు మారి, ఫౌండేషన్ నెంబర్ ఆరెకంటి మురళి తదితరులు పాల్గొన్నారు.

రెండు ఫోటోలు వదలరు

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 8 మండల పరిధిలోని ఎలిమినేట్ గ్రామంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నందున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అదేవిధంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా సమస్య పరిష్కారం చేయడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ పెద్దలు పొగాకు స్వామి, చంద్రశేఖర్ రెడ్డి, పట్నం శివ శంకర్, పసుల వినోద్, యాదయ్య, జంగయ్య, హనుమంతు, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల మెడలో బంగారు పూస్తేల గొలుసు దొంగలు అరెస్ట్




షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఫిబ్రవరి 8): ఒంటరి మహిళలను టార్గెట్ చేసి వాళ్ళ మెడలో నుండి బంగారు పూస్తేల గొలుసులను దొంగతనం చేయు నేరస్తులను అరెస్టు చేసినట్టు శంషాబాద్ సిసిఎస్ మరియు షాద్ నగర్ పోలీసులు తెలిపారు. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం గత నెల జనవరి 5వ తేదీన మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన సద్దుల విజయలక్ష్మి తన తల్లిగారిళ్ళైనా మొగిలిగిద్ద గ్రామానికి వెళ్లడానికి ఆటోలో ఎక్కగా అదే ఆటోలో తన పక్కన కూర్చున్న వ్యక్తి మొగిలిగిద్ద గ్రామ సమీపానికి రాగానే ఆటోను ఆపి విజయలక్ష్మి మెడలో ఉన్న 2 1/2 తులాల బంగారు పుస్తెలతాడు గుంజుకుని, పరారవుతూ అక్కడ తన కోసం ఆగి ఉన్న ద్విచక్ర వాహనంపై ఇద్దరు పరారయ్యారు. ఇట్టి విషయాన్ని ఆమె షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించిన పోలీసులు శంషాబాద్ సిసిఎస్ పోలీసుల సహకారంతో సాంకేతిక సాక్షాల ఆధారంగా ఈనెల 7వ తేదీన నిందితులైన కర్నూలు జిల్లా నందికొట్కూరు కు చెందిన పవన్ కళ్యాణ్, కర్నూలు జిల్లా జూపాడు బంగ్లా కు చెందిన జాషువా లను అరెస్టు చేసి విచారించగా నేరాన్ని అంగీకరించి ఇట్టి నేరాలకు పాల్పడిన నేరస్తులు ఇద్దరు ముందుగా బైక్ మీద దొంగతనము చేయవలసిన ప్రాంతానికి వెళ్ళి, అక్కడికి వెళ్ళిన తర్వాత అక్కడ చేరుకున్నాక ఆర్టిసి బస్ స్టాండ్ ఏరియాల లో ఒంటరి మహిళలను గమనించి అట్టి మహిళలు ఆటొలో ఎక్కి కూర్చున్నాక వారిద్దరిలో ఒక వ్యక్తి ఆమె తో పాటు ఆటొ లో ఎక్కి, మరొక వ్యక్తి బైక్ మీద ఆటొ వెనుకల లేదా ముందు వెళ్ళి ఆగి, ఆటొ కొంత దూరం వెళ్ళాక అట్టి ఆటొ లో కూర్చున్న వ్యక్తి ఆటొ పక్కకు ఆపమని చెప్పి టార్గెట్ చేసిన మహిళా మెడ లో నుండి బంగారు పూస్తేల గొలుసులను గుంజుకొని పారిపోతామని పోలీసులకు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు నిందితుల వద్ద నుండి రెండు తులాల ఐదు గ్రాముల బంగారు పూస్తేల తాడు, రెండు మొబైల్ ఫోన్స్, పల్సర్ బైక్ %ూూా-13-ఖజీ%-1952 నెంబర్ కలది, మరియు మూడు లక్షల రూపాయలు జప్తు చేశారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుండి సొమ్మును జప్త చేసుకున్న తర్వాత రిమాండ్ కు తరలించారు. కేసు చేదనకు సంబంధించి శంషాబాద్ డీసీపీ రాజేశ్, అడిషనల్ డిసిపి రామ్ కుమార్, సైబరాబాద్ క్రైమ్స్ డిసిపి నరసింహ గౌడ్ ఐపీఎస్, ఏసీపీ శ్రీ శేషంక్ రెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్, పవన్ గారు, సీసీఎస్ సబ్ ఇన్స్పెక్టర్ అవినాష్ బాబు, మరియు వారి సిసిఎస్ స్టాఫ్ మరియు షాద్ నగర్ ఏసీపీ సి హెచ్ రంగస్వామి పర్యవేక్షణలో కె. విజయ్ కుమార్, ఇన్.స్పెక్టర్ ఆధ్వర్యంలో కేసు విచారణాదికారి ఎస్ వెంకటేశ్వర్లు డిఐ, క్రైం డిఎస్ఐ ఎస్ శరత్ కుమార్ మరియు క్రైమ్ టీం కానిస్టేబుల్లు అయిన మోహన్, కర్ణాకర్, జాకీర్, రాజు మరియు రఫీ కేసు ను ఛేదించడం లో కీలక పాత్రపోషి%శీ%చినారు. మరియు వారికి తగిన రివార్డ్ లను పై అదికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తెలిపారు.

# షాద్ నగర్ చౌరస్తాలో ఢిల్లీ విజయోత్సవాలు నిర్వహించిన బిజెపి శ్రేణులు

## టపాసుల మోతతో భాజపా శ్రేణుల సంబరాలు

షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ( ఫిబ్రవరి 8) ఢిల్లీలో 26 సంవత్సరాల తర్వాత నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా ఈరోజు షాద్ నగర్ ముఖ్య కూడలిలో బిజెపి నాయకులు విజయోత్సవాలను నిర్వహించి, అనంతరం స్వీట్లతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, వెంకటేష్ గుప్త, వంశీ కృష్ణ, చెట్ల వెంకటేష్, మల్చలం మురళి, మోహన్ సింగ్, పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, ఎంకనోళ్ల వెంకటేష్, మల్చలం రాము తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా

నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...

ఢిల్లీ ప్రజలు అవినీతి పాలనను తిరస్కరించారని, ఢిల్లీ ప్రజలు అభివృద్ధి సుపరిపాననను కోరుకున్నారని అందుకే బిజెపి కి పట్టం కట్టారని అన్నారు. ప్రియతమ నేత శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో 26 సంవత్సరాల తరువాత బిజెపి ఘన విజయం సాధించిందని అన్నారు. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ రాజకీయాలలో అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసిన అన్నా అజారే వెంట ఉంటూ వారి ముసుగులో రాజకీయాలలోకి వచ్చిన తర్వాత, కేజ్రీవాల్ నిజస్వరూపాన్ని ఢిల్లీ ప్రజలు తెలుసుకోవడానికి పది సంవత్సరాలు పట్టిందని, అదేవిదంగా తెలంగాణాలో ఉద్యమం ముసుగులో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నిజస్వరూపాన్ని తెలంగాణా ప్రజలు తెలుసుకో వడానికి పది సంవత్సరాలు పట్టిందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో బీఆర్ఎస్ కు స్థానం లేదని అదేవిదంగా కాంగ్రెస్ ను ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు. ఢిల్లీ ప్రజలు అవినీతి పాలనను తిరస్కరించారని, ఢిల్లీ ప్రజలు అభివృద్ధి సుపరిపాలనను కోరుకుంటున్నారని అన్నారు. దేశంలో రోజురోజుకు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ



ఆదరణ కోల్పోతుందని అన్నారు. రాజకీయాలలో మార్పు తెస్తానని అధికారం లోకి వచ్చి అవినీతిలో కూరుకుపోయిన కేజ్రీవాల్ ను ఓటమి పాలు చేసారని, ఆప్ పార్టీ లో ఢిల్లీ ప్రజలు అందరిని ఓడించారని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, భవిష్యత్ లో తెలంగాణా లో కూడా బిజెపి అధికారంలోకి రాబోతుందని, అదేవిదంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం

## చండూరు మండల కేంద్రంలో బీజేపీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు


చండూర్ ఫిబ్రవరి 8 (సూర్య టుడే): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 27 సంవత్సరాల తర్వాత గెలిచిన సందర్భంగా చండూరు మండల కేంద్రంలో బీజేపీ మండల, మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బాణసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. తదనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ అవినీతిలో కూరుకుపోయిన అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వానికి ఢిల్లీ ప్రజలు తగిన చెప్పారని, దేశమంతటా బీజేపీ గాలి వీస్తోందని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉంటుందని గ్రహించిన ఢిల్లీ ప్రజలు బీజేపీ ని గెలిపించారని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా గెలుపు బీజేపీదే అని, రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నేపర్తి యాదగిరి, జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను,తడకమల్ల శ్రీధర్, ఇరిగి ఆంజనేయులు, సోమ శంకర్, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి,సీనియర్ నాయకులు చెనగాని శేఖర్, భూతరాజు స్వామి, మన్నెం ప్రవీణ్, పులిజాల



రవీందర్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు దోటి శివ యాదవ్, యువ మోర్చా జిల్లా నాయకులు వేముల పవన్, బూత్ అధ్యక్షులు నలపరాజు సత్తయ్య, చిట్టిప్రోలు వెంకటేశం, చేరిపల్లి కృష్ణ, ఆవుల అశోక్ యాదవ్, గన్నవరం నాగరాజు, నాయకులు దోటి నవీన్, కడారి నర్సింహ, నవీన్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన

## - కాంగ్రెస్ పార్టీ నాయకులు



చండూర్ ఫిబ్రవరి 8 (సూర్య టుడే): గుంటి శ్రీను కుమార్తె వివాహ వేడుకలో మాజీ వైస్ చైర్మన్ ధోటి సుజాత వెంకటేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, గండూరి జనార్ధన్, బోయపల్లి బిక్షపతి గౌడ్, బొల్లం అశోక్, అందిర్కా రాజశేఖర్ పాల్గొని ఆశీర్వదించడం జరిగింది.

సూర్య
ఆదివారం 09 ఫిబ్రవరి 2025

# సెయింట్ మేరీ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 8చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ ఎక్స్ రోడ్ పై ఉన్నటువంటి సెయింట్ మేరీ పాఠశాలలో శనివారం ఘనంగా స్వ పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. ఎమ్మెల్యేగా శశాంత్, కలెక్టర్ గా మధు, జిల్లా విద్యాశాఖ అధికారిగా గౌతమి, మండల విద్యాశాఖ అధికారిగా పరిణిక, ప్రిన్సిపాల్ గా శివ, వైస్ ప్రిన్సిపాల్ గా ప్రతీక్, వీరితో పాటు మరి కొంతమంది విద్యార్థులు వివిధ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి. జహంగీర్, ఆకుతోట శేఖర్, పాఠశాల సిబ్బంది బిన్నీ, నిమ్మి,, ఎన్ జ్యోతి, కవిత, మాధురి, జ్యోతి, స్వప్న, అపర్ణ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం శంకుస్థాపన

- వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి.

-స్వర్ణగిరి టెంపుల్‌గా తీర్చిదిద్దుతాం

-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





తుర్కయంజాల్,సూర్య టుడే :తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మునగనూరులోని గుట్టపై పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛరణాల మధ్య, మంగళవాయిద్యాలు, భక్తుల ఉత్సాహపూరిత వాతావరణంలోమహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణం ద్వారా ఆ దేవదేవుడి ఆశీస్సులతో సమాజానికి, ప్రజలకు శుభం కలగాలని ఆయన ఆకాంక్షించారు. జూబ్లీహిల్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం, భువనగిరిలోని స్వర్ణగిరి టెంపుల్ మాదిరిగా ఈ ఆలయాన్ని తీర్చిదిద్దుతామని అన్నారు. సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం జరుగుతుందన్నారు.కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యాదిరెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు అభిషేక్ రెడ్డి, టి. పి. సి. సి సభ్యులు కాకుమాను సునీల్,సీనియర్ నాయకులు బొక్క భీంరెడ్డి, వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, కొశికె ఐలయ్య, నక్క శివలింగం గౌడ్, తాళ్లపల్లి మోహన్‌గుప్తా, , కుంట గోపాల్‌రెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, గుత్తా వెంకట్‌రెడ్డి, కొంతం వెంకటరెడ్డి (జానీ), వాసు, డా.రాగ్యానాయక్, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, డీఈ భిక్షపతి,ఆర్. వో శ్రీనివాస్,శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 10న చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం

అమరావతి,ఫిబ్రవరి8:ఏపీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరుగనున్నది. 229, 230 వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా గత ఏడాది అక్టోబరు 17 తేదీన ఎస్ఎల్ బీసీ సమావేశం జరిగింది.

# హస్తిన కమలం కైవసం

**చింతపల్లి చౌరస్తాలో బిజెపి శ్రేణుల సంబరాలు. - బిజెపి చింతపల్లి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్.**

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 8 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన సందర్భంగా చింతపల్లి చౌరస్తాలో నిర్వహించిన బిజెపి విజయోత్సవ సంబరాల్లో బిజెపి శ్రేణులు పాల్గొన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో చౌరస్తాలో శనివారం సాయంత్రం సమయంలో పటాకులు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సముద్రాల నగేష్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 27 సంవత్సరాల తర్వాత ఘన విజయం సాధించిందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కనీసం డిపాజిట్ కూడా దక్కకుండా ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్, రాహుల్ గాంధీ దొంగ హామీలను నమ్మకుండా అవినీతిపరులను ఓడించారని హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీ లిక్కర్



స్కామ్ లో భాగస్వాములైన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నాడు తెలంగాణ ప్రజలు బొంద పెడితే నేడు అదే కేసులో నిందితులుగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని ఢిల్లీ ప్రజలు కనుమరుగయ్యేలా చేశారని అన్నారు. ప్రజలు చాలా చైతన్యవంతులని అవినీతిపరులను ఓడించి నిజాయితీగల భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇచ్చారని, నరేంద్ర మోడీ చేసే పనులే చెప్తారని, చెప్పిన పనులను పూర్తి చేస్తారని గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణలో కూడా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించే విధంగా రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలను సిద్ధం చేశారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి బిజెపి సీనియర్ నాయకులు దావ శ్రీనివాస్, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, కుకుడపు రామకృష్ణ, వెన్నం శేఖర్, గజ్జ అభినవ్, నాళ్ళ శివకుమార్, ఎండి జహంగీర్, ధరణి పతి రమణారావు, గొడుగు శ్రీనివాస్, మోర వెంకటరమణ, శ్రీను, బొడ్డు మహేష్ శ్రీశైలం, లష్కర్ అక్కోజి, ఏడుకొండలు, శ్రీను, బాల జంగయ్య, శీలం అశోక్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# తీదేడు పాఠశాలలో స్వాపరిపాలన దినోత్సవం

, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 8 చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామంలో ని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు ఘనంగా స్వపరి పాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పాత్రలలో తమ ప్రతిభ నైపుణ్యాన్ని కనబరిచారు. ప్రధానోపాధ్యాయులుగా వై.మనోజ్ కుమార్, గవర్ గా టి. శిరీష, ముఖ్యమంత్రిగా బి.శివకుమార్, డిప్యూటీ సీఎం గా ఆర్. పావని, విద్యాశాఖ మంత్రిగా కె. పూజ, ఆర్జెడిగా పి.సాయి ప్రియ, ఎంపీగా ఆర్.సాయి, జిల్లా కలెక్టర్ గా ఏ.విజ య్, ఎమ్మెల్యేగా కే. శివయ్య జాయింట్ కలెక్టర్ గా ఎస్. శివ లీల, జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎం. వాణి, డిప్యూటీ ఈవో గా జి.శివకుమార్, తాసిల్దారుగా ఎం.అఖిల్ వర్మ, ఎంపీడీవో గా ఎం.శివలీల, మండల విద్యాశాఖ



అధికారిగా ఎస్. మేనక ఎంపీపీ గా ఏం. లింగస్వామి సర్పంచ్ గా కె. వినీల్ విద్యార్థులు ఈ పాత్రలను పోషించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తేదేడు జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయు లు జి. సురేందర్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి48 స్థానాల్లో విజయకేతనం

**ఇబ్రహీంపట్నంలో అంగరంగ వైభవంగా బిజెపి శ్రేణుల విజయోత్సవ సంబరాలు.**

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 8 ఢిల్లీలో 27 సంవత్సరాల తరువాత ప్రజా ఆశీర్వాదంతో బిజెపి అఖండ విజయం సాధించిన సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు ముత్యాల మహేందర్, గోదాల శేఖర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నాయకులు టపాసులు, కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గణ విజయం సాధించిందని, 70 అసెంబ్లీ స్థానాల్లో అధికారానికి అవసరమైన మెజారిటీ మార్కు 36 స్థానాలను సునాయాసంగా దాటేసి 48 స్థానాలను సాధించిందన్నారు.

సామాన్యుడిని అంటూ రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్ క్రేజర్ వాల్ 2015- 2026లో భారీ ఆధిక్యతతో అధికారం కొనసాగించగా ఈసారి ముందస్తు ఎన్నికల ప్రచారం అభ్యర్థుల జాబితాల విడుదల మరిన్ని ఉచిత హామీ పథకాలు ప్రకటించినప్పటికీ బిజెపి వివాహాత్మక ప్రచారంతో కోలుకోలేని దెబ్బ కొట్టిందన్నారు. 2025లో టార్గెట్ ఫిక్స్ చేసుకొని మరీ మోదీ, అమిత్ షా టీం అనుకున్న లక్ష్యం సాధించిందన్నారు. ఢిల్లీ ఎన్నికలకు ముందే బడ్జెట్ ను ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెట్టడం మధ్యతరగతి వర్గానికి ఊరట



కలిగించడం సహ అందుబాటులో ఉన్న అవకాశాలు అన్నింటిని బిజెపి ఉపయోగించుకుందని అన్నారు. దేశంలోనే కేజ్రీవాల్ అంత అవినీతిపరుడు అబద్ధాల కోరను చూడలేదంటూ లిక్కర్ స్కాం, శీష్ మహల్ వివాదాన్ని సమర్థవంతంగా ప్రచారం చేసిందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటికీ ఢిల్లీలో అమలులో ఉన్న పథకలను కొనసాగిస్తామని భరోసా ఇచ్చిందని తెలిపారు. యమునా జలాల్లో బిజెపి విషం కలిగిందంటూ కేజ్రీవాల్ చివరి నిమిషంలో చేసిన ఆరోపణ సైతం అంతే దీటుగా తిపి కొట్టింది. అవినీతికి చలమగీతం పాడుతామని అభివృద్ధికి పట్టం కడతామని ప్రజలు భరోసా ఇవ్వగలిగింది. బిజెపి వికసిటీజ్ ఢిల్లీ సంకల్ప్ పత్ర మేనిఫెస్టో మంత్రం ఢిల్లీ ఓటర్ల పై పనిచేయగా అవినీతి మరకలు, కుంభకోణాలు ఆ పార్టీ పాలిట శాపంగా మారాయి అన్నారు.

ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి నర్సిహ్మా రెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపెల్లి ప్రతాప్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ ముత్యాల భాస్కర్, స్థానిక మాజీర్ కౌన్సిలర్ నాయిని సత్యనారాయణ, బూడిద నర్సింహ్మారెడ్డి,టేకుల రాంరెడ్డి, దండే శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ రెడ్డి రమేష్ చారి,జెనిగా శ్రీనివాస్ యాదవ్, ఆకుల సంతోష్,విజాయ్, రాఘవేంద్ర,బాల శివుడు శ్రీహరి వీటల్ రెడ్డి ఏన్ను శేఖర్ రెడ్డి శేఖర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని సహించేది లేదన్న ఢిల్లీ ప్రజలు

**ఆప్ ఓటమికి అవినీతే కారణమన్న కిషన్ రెడ్డి**

హైదరాబాద్,ఫిబ్రవరి8 అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్.. చివరికి ఆయనే అవినీతికి చిరునామాగా మారిపోయారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. అవినీతిలో మునిగిన కారణంగానే ఢిల్లీ ప్రజలు తిరస్కరించి ఓడించారని అన్నారు. చివరకు లిక్కర్ స్కామ్‌లో కూడా తేలియాడారని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిలో కూరుకుపోతే ఏం జరుగుతుందో దిల్లీ ఫలితాలు ఉదాహరణ అని పేర్కొన్నారు. 'కేజీవ్రాల్, సిసోదియా లాంటి నేతలను దిల్లీ ప్రజలు ఓడించారు. కాంగ్రెస్ దీనస్థితి చూస్తే అందరికీ జాలి కలుగుతోంది. రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌కు ఇది ఎన్నో ఓటమో లెక్కపెట్టాలి. దిల్లీలో వరుసగా 3 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ డకౌట్ అయ్యింది. అసలు గెలవాలనే ఆలోచన కాంగ్రెస్‌కు ఎప్పుడూ ఉండదు. మోదీని, భాజపాను ఓడించాలని మాత్రమే రాహుల్‌గాంధీ ఆలోచిస్తారు. రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరగటం కాదు.. రాజ్యాంగ విలువలు పాటించాలి. కేజీవ్రాల్ నాయకత్వంలోనే దిల్లీలో లిక్కర్ స్కామ్ జరిగిందని ప్రజలు నమ్మారు. లిక్కర్ స్కామ్‌పై దిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారు.. ఇక కోర్టు తీర్పు రావాల్సి ఉంది.

# సంపాదకీయం

## కేజ్రీవాల్ పతనం ఓ గుణపాఠం

రాజకీయాల్లో అవినీతిని ఊడ్చేస్తానంటూ ప్రగల్భాలు పలికి ..రాజకీయంగా అందలం ఎక్కి..అవినీతిని కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకున్న ఆప్ పార్టీని ఢిల్లీ ప్రజలే ఊడ్చి పడేశారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన కేజ్రీవాల్ కేవలం ప్రధాని పీఠంపై కన్నేసి ఎప్పుడైతే రాజకీయాలు మొదలు పెట్టారో అప్పుడే ఆయన పతనం ప్రారంభం అయ్యిందని చెప్పాలి. అవినీతి వ్యతిరేక రాజకీయాలు కొనసాగించివుంటు కేజ్రీవాల్ రాజకీయాల్లో వజ్రంలా నిలిచేవారు. దేశ ప్రధాని పదవి కోరుకోకుండానే వచ్చేది. రాజకీయాలకు చుక్కానిగా ఉండేవారు. కానీ ఆయన ఢిల్లీలో పాగా వేయడంతోనే ఇక తనకు ఎదురులేదన్న రీతిలో అవినీతి పంకిలంలో కూరుకు పోయారు. ఆయన మంత్రులు, అనుచరులు, ఎమ్మెల్యేలు అంతా అందులో దిగబడ్డారు. యధారాజా తథా ప్రజా..అన్న సామెతలాగా ఆయనలాగే ఆయన అనుచరగణం రాజకీయాలు నడిపింది. అవినీతి అన్నది అగ్నికణం లాంటిది. దానిని పట్టుకుని సాగాలంటే ధైర్యం కావాలి. కానీ కేజ్రీవాల్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. అందుకే పదేళ్లుగా అందలమెక్కించిన ఢిల్లీ ప్రజలు విసుగుచెంది ఊడ్చేశారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరిన కేజ్రీవాల్ ఓటమిని ఇప్పుడు హజారేనే అభినందించే పరిస్థితి వచ్చింది. అవినీతికి దూరంగా ఉండాలని ఆయన పదేపదే హెచ్చరించినా కేజ్రీవాల్ పెడచెవిన పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలకు తానొక బ్రాండ్ అని ప్రచారం చేసుకున్న కేజ్రీవాల్ దానికి కట్టుబడి ఉండలేదు. అనేక అవినీతి కేసుల్లో తానూ, తన అనుయాయులు ఇక్కుకుని విలవిల్లాడుతూ..కేవలంమోడీని చూపి రాజకీయం చేశారు. అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుని పట్టుతప్పారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారని తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు ఊడ్చేశారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావానికి దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు సంచలనంగా మారిన ఆప్ ఇప్పుడు అడ్రస్ గల్లంతయ్యిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బిజెపి బాగా కష్టపడి పనిచేసిందనే కన్నా, ఆప్ తన సైద్ధాంతికత నుంచి తప్పుకోవడమే ఓటమికి కారనమని చెప్పుకోవాలి. ప్రజలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, ఉచిత విద్య లాంటి నినాదాలతో మార్మోగించిన కేజ్రీవాల్ అసలు సమస్యలు పక్కన పెట్టారు. ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంచినీటి సరఫరాకు కారణమైన యమునా నది కాలుష్యం గురించి మాట్లాడలేదు. మోడీని, బిజెపిని విమర్శించడమే రాజకీయంగా ముందుకు సాగారు. అందుకే పదేళ్లుగా అధికారంలో ఉన్నా..లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆలోచించారు. చివరకు కేజ్రీవాల్‌ను కూడా ఓడించేలా చేశారు. సిఎం అతిశీని కూడా ఓడించారు. రాజకీయాల్లో హీరియిజం ఉండాలి. శత్రువును ఎదుర్కొనే ధైర్యం ప్రదర్శించాలి. కానీ అలాంటివేవీ కేజ్రీవాల్ చేయలేదు. రాజకీయాల్లో అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆప్ అనతి కాలంలోనే అవినీతి పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ క్రమంలో ఢిల్లీలో ఓటమి అన్నది కేజ్రీవాల్ స్వయంకృతం. నిజాయితీగా ఢిల్లీలో పాలన చేసివుంటే ఆయన ప్రతిభ ఇనుమడించేది. ప్రజలు ఆదరించేవారు. కానీ అది వదిలిపెట్టి దేశమంతా తిరిగి, తానే ప్రధాని కావాలన్న దురాలోచనలో రాజకీయాలు చేసి చతికిలపడ్డ తీరు..భారత రాజకీయాల్లో ఓ గుణపాఠం లాంటివి. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలసి అవినీతి స్కామ్‌లో ఇరుక్కోవడం ఆయన పతనానికి నాంది పలికింది. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇవన్నీ గమనిస్తూ వచ్చిన ప్రజలు రాజకీయాల్లో అబద్దాలుచెప్పే వ్యక్తిగా గుర్తించారు. అబద్దాలుచెప్పేవారిని ప్రజలు పెద్దగా పట్టించుకోరు. కానీ నిజాయితీగా ఉంటానంటూ అబద్దాలుచెబితే మాత్రం సహించరు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా.. అవినీతి లేనిదే కేసులు చుట్టుకోవు. మోడీని నిందించినంత మాత్రాన తన అవినీతిని కప్పిపుచ్చుకోలేరు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కూడా గుణపాఠం లాంటివే. తన రాజకీయ ధోరణిని కాంగ్రెస్ మార్చుకోవాల్సి ఉంది. కుటుంబ రాజకీయాలు చేసినా, ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు ఇకముందు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలతో దేశ ప్రధాని కావడమే లక్ష్యమన్న రీతిలో ముందుకు సాగారు. పరమపద సోపాన పటంలో పెద్దపాము మింగితే పడ్డట్లుగా కిందపడ్డారు. ఇప్పుడు ఆయన అవినీతి వ్యతిరేక మాటలు చెబితే ఇక ప్రజలు నమ్మరు. ఏం చెబితే , ఏం చేస్తే రాకీయంగా ఎదుగగలమో కొత్తగా ఆలోచించాలి.

# మోడీ రాజకీయాలతో చిత్తయిన కేజ్రీవాల్

### సొంత నియోజకవర్గంలోనే ఓటమి చెందేలా వ్యూహాలు- మోడీని ఎదరించాలని చూసి దెబ్బతిన్న ఆమ్ ఆద్మీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి8 రాజకీయాల్లో ఎత్తులు పై ఎత్తులు..వ్యూహాలు, ప్రతి వ్యూహాలు సహజం. ఎదుటి పార్టీని బట్టి వ్యూహాలు పన్నాలి. అలా రాజకీయాలను మలుపుతిప్పడంతోనే అధికారం సాధ్యం. బిజెపి ఇప్పుడు ఇదే ఎత్తుగడలతో పనిచేస్తోంది. బిజెపి ఎక్కడా మడికట్టుకుని పాతకాలపు బూజుపట్టిన సిద్ధాంతాలతో లేదు. మోడీ అధికారం చేపట్టాక, రాజకీయాల గతిని మార్చారు. అందుకే ఆప్‌ను దెబ్బ కొట్టేందుకు తిరుగలేని వ్యూహం రచించారు. అవినీతి వ్యతిరేక నినాదంతో వచ్చిన కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయే వరకు వేచిచూసింది. అక్కడి నుంచే ఇక ఎదురుదాడితో రాజకీయం మొదలు పెట్టి, ఢిల్లీలో తిరుగులేని దెబ్బ కొట్టింది. బెంగాల్లో అనుసరించిన వ్యూహాన్ని బిజెపి ఢిల్లీలో అనుసరించింది. మమతా బెనర్జీ బెంగాల్లో గెలిచినా, ఎమ్మెల్యేగా ఓడారు. ఆమెను కదలకుండా చేయడంలో వ్యూహం పన్నారు. ప్రచారంలో దూకుడు ప్రదర్శించకుండా చేశారు. ఇప్పుడు కేజ్రీవాల్ విషయంలో అదే చేశారు. కేజ్రీవాల్‌ను ఓడించేందుకు వేసిన ఎత్తులు ఫలించాయి. వ్యూహాలు అనుకూలించాయి. ఆమ్ ఆద్మీ పేరుతో నేనో సామాన్యుడిని.. మీలో ఒకడినంటూ రాజకీయాల్లోకి వచ్చి.. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు గెలిచి.. ముఖ్యమంత్రిగా పనిచేసిన అరవింద్ కేజ్రీవాల్ మరో సామాన్యుడి చేతిలో ఓడిపోయారు. ఢిల్లీ సీఎంగా ఉంటూ.. జాతీయ రాజకీయాల్లో మోదీని నిలువరించే నాయకుడిని తానేనంటూ దేశ వ్యాప్తంగా ఆప్‌ను విస్తరించే పనిలో పడ్డారు. ఢిల్లీ తర్వాత పంజాబ్‌లో ఆప్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశం దృష్టిని ఆకర్షించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్‌ను కాదని, తనకు మద్దుతు ఇచ్చేలా రాజకీయ వ్యూహాలు పన్నారు. చివరికి మోదీ పన్నిన వ్యూహంలో చిక్కుకున్నారు. న్యూఢిల్లీ శాసనసభ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన అరవింద్ కేజీవ్రాల్.. నాలుగోసారి అదే నియోజవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు. తన ప్రత్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్‌పై స్వల్ప తేడాతో ఓటమి చెందారు. తక్కువ మెజార్టీతో ఓడిపోయినప్పటికీ ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బగా చూడాల్సి ఉంటుంది. తనను చూసి మిగిలిన 69 మంది ఆప్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేసిన కేజీవ్రాల్.. తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం బిగ్ షాక్‌గా చెప్పుకోవాలి. ముఖ్యంగా ఢిల్లీలో అధికారంలోకి రావడంతో పాటు కేజీవ్రాల్‌ను ఓడించాలని మోదీ టా÷-గ్గ÷ట్‌గా పెట్టుకున్నారు. బయటకు చెప్పకపోయినప్పటికీ కేజీవ్రాల్‌ను రాజకీయంగా దెబ్బతీయాలంటే ఆయన సొంత నియోజకవర్గంలో ఓడించాలని టా÷-గ్గ÷ట్ ఫిక్స్ చేసి మరీ కేజీవ్రాల్‌ను ఓడించారనే ప్రచారం జరుగుతోంది. కేజీవ్రాల్ దేశ వ్యాప్తంగా తన పార్టీని విస్తరించే పనిలో మోదీని టార్గెట్ చేశారు. పరుష పదజాలంతో కేందప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంతో పాటు.. ముఖ్యంగా మోదీపై పదునైనా విమర్శలు చేసేవారు. కాంగ్రెస్ పరిస్థితి ప్రస్తుతం అంతంత మాత్రంగానే ఉండటంతో ఢిల్లీలో ఈసారి గెలిస్తే దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచనలో కేజీవ్రాల్ ఉన్నారు. కాంగ్రెస్ లేకుండా అన్ని ప్రాంతీయ పార్టీలతో కలిపి ఓ కూటమిని ఏర్పాటుచేయాలనే ప్లాన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో కేజీవ్రాల్‌ను ఎమ్మెల్యేగా తన సొంత నియోజవకర్గంలో ఓడించాలనే లక్ష్యంతో పర్వేష్‌ను రంగంలోకి దింపారు. మోదీ తన లక్ష్యసాధనలో సక్సెస్ అయినట్లు ప్రస్తుతం ఫలితాల సరళి చూస్తే అర్థమవుతోంది. విద్యావంతులు, ఉద్యోగులు ఓట్లు వేసే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులోనూ కేజీవ్రాల్ వెనుకబడ్డారు. ఆ తర్వాత ఈవీఎంల ఓట్ల లెక్కింపులో రెండు, మూడు రౌండ్లు స్వల్ప మెజార్టీ కనబర్చినప్పటికీ రెండు నుంచి మూడు వందలకు మించి అధిక్యం కనబర్చలేదు. మొత్తం 13 రౌండ్లకు గానూ మొదటి రౌండ్‌లో కేజీవ్రాల్‌పై పర్వేశ్ 74 ఓట్ల మెజార్టీ సాధించారు. రెండో రౌండ్‌లో కేజీవ్రాల్ 328 ఓట్లు ఎక్కువ సాధించారు. దీంతో కేజీవ్రాల్ స్వల్ప అధిక్యాన్ని కనబర్చారు. మూడో రౌండ్‌లో కేజీవ్రాల్ దాదాపు 90 ఓట్లు పర్వేష్‌పై ఎక్కువుగా సాధించారు. ఆ తర్వాత నాల్గవ రౌండ్ పర్వేష్ అధిక్యం సాధించగా.. ఐదో రౌండ్‌లో కేజీవ్రాల్ అధిక్యాన్ని సాధించారు.

ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదో రౌండ్‌లో పర్వేష్ అధిక్యాన్ని సాధించారు. దీంతో పది రౌండ్లు ముగిసే సమయానికి పర్వేష్ .. కేజీవ్రాల్‌పై 1844 ఓట్ల అధిక్యాన్ని కనబర్చారు. మిగిలిన మూడు రౌండ్ల లెక్కింపు తర్వాత పర్వేష్ స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు.

# అక్రమ వలసదారులను వెనక్కి పంపితే తప్పా..?

### ట్రంప్ తీరుతో మోడీని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్- విదేశాంగ విధానం తెలియని కాంగ్రెస్ నేతలు




వాషింగ్టన్,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): అమెరికాలో అక్రమంగా తిష్టవేసిన వివిధ దేశాల వారిని గుర్తించి వెనక్కి పంపించే విషయంలో అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న చర్యలపై విమర్శలు రావడం సహజం. వీరంతా వీసా తీసుకుని అక్కడ తిష్టవేసిన వారు కాదు. మెక్సికో నుంచి నదులు, పర్వతాలు దాటి అక్రమంగా చేరినవారు మాత్రమే. ఇలాంటివారికి ఆ దేశం ఎందుకు గుర్తిస్తుందన్నదే ప్రశ్న. మనదేశంలో అయితే రోహింగ్యాలు, లేదా బంగ్లాదేశీలు చేరితే మనం ఊరుకుంటాం . కానీ ఇతరదేశాలు ఊరుకోవని గుర్తించాలి.

అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించ డానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్న తీరును అభినందించాల్సిందే. అక్రమంగా తిష్టవేసిన వారు ఏదేశం వారైన వెళ్లగొట్టినప్పుడు వెళ్లకతప్పదు. దీనిని కూడా కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది. అమానుషమని గొంతు చించుకుంటోంది. మన విదేశాంగ విధానమేంటని ప్రశ్నిస్తోంది. ప్లకార్డులు పట్టుకుని పార్మలెంట్ ముందు గగ్గోలు పెడుతోంది. అమెరికా నుంచి అక్రమంగా గెంటేసి వారి జాబితాలో భారత్‌తో పాటు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారు కూడా ఉన్నారు. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానంలో తొలుత 104 మందిని అమృత్‌సర్‌కు పంపించారు. మరో 418మందిని గుర్తించి పట్టుకున్నట్లు కూడా అమెరికా మన విదేశాంగాశాఖకు తెలిపింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు గుర్తించారు. వీరంతా మెక్సికో ద్వారా అక్రమంగా తమ దేశంలో ప్రవేశించారని, వీరివద్ద ఎలాంటి పత్రాలు లేవని తెలుసుకున్నారు. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది.

కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులేఅని లెక్కలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ సారథ్యంలో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలించారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తిప్పి పంపించారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. చొరబాట్ల ద్వారా అక్రమంగా మరో దేశంలో ఉంటున్న వారికి చట్టబద్ధత అనేది ఉండదు. ఈ విషయం తెలిసీ కాంగ్రెస్ రాజకీయం చేయడం, విమర్శలు చేయడం కేవలం రాజకీయ ఎజెండా తప్ప మరోటి కాదు.

# కొత్తవారు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి

హైదరాబాద్,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ):కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన పథకాల్లో రైతు భరోసా ఒకటి. ఈ పథకం కింద రాష్ట్రంలోని రైతులకు ఏడాదికి రెండు సీజన్ లలో ఎకరానికి రూ. 6వేలు చెప్పున పెట్టుబడి సాయం అందిస్తోంది. తొలి విడతలో ఎకరం భూమి ఉన్న రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం ప్రారంభించారు. క్రమంగా సాగుకు యోగ్యమైన భూమి ఉన్న అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రైతుల సంఖ్య పెరిగింది.. బీఆర్ఎస్ హాయాంలో తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి సాగుకు యోగ్యం కాని భూములను తొలగించారు. దీంతో రైతు భరోసా నిధుల జమకు కొంత ఆలస్యం అయింది. అయితే పెట్టుబడి సాయం పొందే రైతుల సంఖ్య మాత్రం పెరిగినట్లు అధికారుల లెక్కలు చెప్తున్నాయి. జనవరి 26న రైతు భరోసా పథకం ప్రారంభోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాలో 563 గ్రామాల్లో 9లక్షల 48వేల 333 ఎకరాలకు రూ.4,41,911 మంది అన్నదాతలకు రూ. 6వేల చొప్పున రూ. 569 కోట్ల పెట్టుబడి సాయం అందించారు. తొలుత ఎకరం భూమి ఉన్న రైతులు, ఆ తర్వాత ఆపైన ఉన్నవారికి క్రమంగా నగదు జమ అవుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రైతు భరోసా డబ్బులు రాలేదా..? రైతు భరోసా డబ్బులు జమ కాని రైతులు సంబంధిత ఏఈఓ,ఏఓ లను సంప్రదించాలి. వాళ్లు సాంకేతిక కారణాలు ఏమైనా ఉన్నాయా ? చూసి వాటిని పరిష్కరించి సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని అధికారులు సూచించారు. అంతేకాక కొత్తగా అంటే జనవరి 1 వరకు పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.




# రుణగ్రహీతలకు రిలీఫ్

- తగ్గనున్న గృహ, వాహన, వ్యక్తిగత రుణాల వడ్డీ రేట్లు ఈఎంఐల భారం కూడా..
- ఐదేళ్ల తర్వాత తొలిసారిగా కీలక వడ్డీ రేటు 0.25% తగ్గింపు
- 6.25 శాతానికి తగ్గిన రెపో రేటు
- 2025-26 వృద్ధి అంచనా 6.7 శాతం
- ద్రవ్యోల్బణం 4.2 శాతానికి తగ్గొచ్చు..
- ద్వైమాసిక ద్రవ్యపరపతి సమీక్ష నిర్ణయాలను ప్రకటించిన ఆర్‌బీఐ
- ఏప్రిల్ 7-9 తేదీల్లో తదుపరి సమీక్ష



ముంబై: రుణగ్రహీతలకు శుభవార్త. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లతో పాటు ఇప్పటికే తీసుకున్న రెపో ప్రామాణిక రుణాలపై ఈఎంఐల భారం కూడా తగ్గనుంది. ఎందుకంటే, కీలక వడ్డీ (రెపో) రేటును 0.25 శాతం తగ్గిస్తున్నట్లు ఆర్‌బీఐ శుక్రవారం ప్రకటించింది. దాంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగివచ్చింది. రెపో రేటును తగ్గించడం ఐదేళ్ల (2020 మే) తర్వాత ఇదే తొలిసారి. రెండున్నరేళ్ల సుదీర్ఘ యథాతథ స్థితి తర్వాత రెపోను సవరించడం కూడా ఇదే మొదటిసారి. అంతేకాదు, ఆర్‌బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టాక నిర్వహించిన తొలి ద్రవ్యపరపతి సమీక్షలోనే రేటు తగ్గింపునకు శ్రీకారం చుట్టడం మరో విశేషం.ద్వైమాసిక ద్రవ్యపరపతి సమీక్షలో భాగంగా సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన ఆరుగురు సభ్యుల మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) మూడు రోజులపాటు సమావేశమైంది. వృద్ధికి ఊతమిచ్చేందుకు వడ్డీ రేటును పావు శాతం తగ్గించాలని సభ్యులు ఏకగ్రీవంగా ఓటేశారు. పరపతి విధానంపై తటస్థ వైఖరిని మాత్రం అలాగే కొనసాగించాలని కమిటీ నిర్ణయం తీసుకుంది. అత్తెసరు ఆదాయం, ధరాఘాతంతో సతమవుతున్న మధ్య తరగతి వర్గాలపై కేంద్ర ప్రభుత్వం ఈసారి బడ్జెట్లో వరాల జల్లు కురిపించింది. కొత్త పన్ను విధానాన్ని ఎంచుకునే వారికి రూ.12 లక్షల వరకు వార్షికాదాయంపై పన్ను ఊరట కల్పించింది. తాజాగా ఆర్‌బీఐ సైతం రుణగ్రహీతల కోసం వడ్డీ భారాన్ని తగ్గించింది. ఈ ఏడాది ఏప్రిల్ 7-9 తేదీల్లో తదుపరి సమీక్షను నిర్వహించనున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది.

## గృహ రుణాలపై తగ్గనున్న భారం



ఐదేళ్ల తర్వాత ఆర్‌బీఐ గృహ రుణాలు తీసుకునే వారికి శుభవార్త చెప్పింది. శుక్రవారం జరిగిన భేటీలో రెపో రేటును 6.5 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించింది. దీంతో బ్యాంకులు కూడా గృహ, ఇతర రిటైల్ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించనున్నాయి. రెపో రేటు తగ్గింపుఐదేళ్ల తర్వాత ఆర్‌బీఐ గృహ రుణాలు తీసుకునే వారికి శుభవార్త చెప్పింది. శుక్రవారం జరిగిన భేటీలో రెపో రేటును 6.5 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించింది. దీంతో బ్యాంకులు కూడా గృహ, ఇతర రిటైల్ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించనున్నాయి. రెపో రేటు తగ్గింపు ప్రభావం గృహ రుణాల ఈఎంఐలపై ఎలా ఉంటుందంటే? ప్రస్తుతం బ్యాంకులు మంచి పరపతి రేటింగ్ ఉన్న వ్యక్తులకు ఇచ్చే గృహ రుణాలపై కనీసం 9 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఇది 8.75 శాతానికి తగ్గనుంది. మంచి పరపతి రేటింగ్ ఉన్న ఒక వ్యక్తి 20 ఏళ్ల కాలానికి తాను తీసుకున్న రూ.30 లక్షల గృహ రుణంపై ప్రస్తుతం 9 శాతం వడ్డీ రేటు చొప్పున నెలకు రూ.26,992 ఈఎంఐగా చెల్లిస్తున్నారు. బ్యాంకులు ఈ వడ్డీ రేటును 8.75 శాతానికి కుదిస్తే ఈ ఈఎంఐ భారం రూ.26,551కు తగ్గనుంది. అంటే నెలకు చెల్లింపు భారం 1.78 శాతం (రూ.480) తగ్గనుంది.

# రెండో వన్డేలో అయ్యర్ ను తప్పించ వద్దు

## తొలి వన్డేలో కీలక పాత్ర పోషించాడు - భారత మాజీ ఆటగాడు హర్భజన్ సింగ్



టీమ్ఇండియా బ్యాటర్? విరాట్ కోహ్లి గైర్హాజరీ వల్ల ఇంగ్లాండ్?తో తొలి వన్డేలో జట్టులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ అదరగొట్టాడు. విరాట్? స్థానంలో చోటు దక్కించుకున్న అయ్యర్ అర్ధశతకంతో అదరగొట్టాడు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు రాణించి విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే రెండో వన్డేలో విరాట్ తిరిగి వస్తే అయ్యర్?కు జట్టులో చోటు ఉండదని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో భారత మాజీ ఆటగాడు హర్భజన్ సింగ్ స్పందించాడు. రెండో వన్డేలో అయ్యర్?ను జట్టులోంచి తప్పించాలని ఆలోచించడం సరైంది కాదని అన్నాడు. ఎవరూ ఊహించనిది అతడు సాధించాడని అన్నాడు. తొలి వన్డేలో రాణించి, సిరీస్?లో భారత్?ను ఆధిక్యంలో నిలపడంలో కీలక పాత్ర పోషించాడని అన్నాడు. ఈ మేరకు జట్టు మేనేజ్?మెంట్?పై అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'శ్రేయస్ అయ్యర్ తానేంటో నిరూపించుకున్న ఆటగాడు. అతడిని జట్టులో నుంచి పక్కన పెట్టాలని ఆలోచిస్తున్నారన్న విషయం నన్ను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గతేడాది జరిగిన వరల్డ్ కప్‌లో చాలా పరుగులు చేశాడు. ఓ ఆటగాడు భారీగా పరుగులు చేస్తే అవకాశాలు వస్తాయని అనుకుంటాం. అతడు తన నుంచి బెస్ట్ ఇచ్చాడు. అందుకే దేవుడు మళ్లీ శ్రేయస్?కు అవకాశం ఇచ్చాడు. మేనేజ్ మెంట్ జట్టులో చోటివ్వకపోయినా అతడికి ఆదే అవకాశాన్ని దేవుడు ఇచ్చాడు. అందుకే 50 పరుగులకు పైగా చేసి మ్యాచ్ స్వరూపానే మార్చేశాడు. అలా ఎవరూ ఊహించనిది అతడు చేశాడు' అని భజ్జీ వ్యాఖ్యానించాడు. రిషబ్ పంత్ చాలా మంచి ఆటగాడని కొనియాడాడు హర్భజన్ సింగ్. అయితే అవకాశాల కోసం పంత్ కొన్నాళ్లు వేచి ఉండాల్సి ఒదేనని అన్నాడు. 'ప్రస్తుతం టీమ్ఇండియా మేనేజ్?మెంట్ ఆలోచిస్తున్న విధానం ప్రకారం వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ కోటాలో కేఎల్ రాహుల్‌ను ఎంపిక చేసేందుకు ఇష్టపడుతున్నట్లు కనిపిస్తోంది.

కాబట్టి రిషబ్ పంత్ అవకాశం కోసం వేచి ఉండాలి. కేఎల్ రాహుల్ బాగా రాణిస్తాడని ఆశిస్తున్నాను. పంత్?కు కూడా త్వరలో అవకాశాలు వస్తాయి. అప్పటివరకు వేచి ఉండాలి. ధ్రువ్ జురెల్, సంజూ శాంసన్ కూడా లైన్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఎంపికైన జట్టు బాగా రాణిస్తుందని అనుకుంటున్నాను' అని భజ్జీ తెలిపాడు.

# ఒత్తిడితోనే రోహిత్ విఫలమవుతున్నాడు

## రోహిత్ ఫామ్ పై సంజయ్ మంజ్రేకర్ ఆందోళన



భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ పరంగా బ్యాడ్ ఫేజ్ నడుస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ద్వితియార్థం నుంచి తను సరిగ్గా రాణించిందే లేదు. బంగ్లాదేశ్ తో టెస్టు సిరీస్ నుంచి మొదలు పెడితే, న్యూజిలాండ్ సిరీస్, ఆస్ట్రేలియా టూర్ లో మూడు టెస్టుల్లో తను ఘోరంగా విఫలమయ్యాడు. ఒకనొక దశలో కెప్టెన్ అయినా కూడా అతడిని పక్కన పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక ఈనెల నుంచి మొదలైన ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ లో సత్తా చాటుతాడనుకుంటే రెండు పరుగులకే తొలి మ్యాచ్ లో ఔటై విమర్శల పాలు అయ్యాడు. తాజాగా రోహిత్ ఫామ్ పై మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ ఆందోళన వ్యక్తం చేశాడు. రోహిత్ ఫామ్ ఇలాగే సాగితే కష్టమేనని తేల్చి చెప్పాడు. మిగతా ఫార్మాట్లతో పోలిస్తే వన్డే ఫార్మాట్లో క్రికెటర్లు తమ ఫామ్ ను దొరకబుచ్చుకోవచ్చనేది విశ్లేషకుల వాదన. కావలినంత టైమ్ ఉండటంతో పాటు ఫీల్డింగ్ రిస్ట్రిక్షన్ల మూలంగా కూడా బ్యాటర్లు చెలరేగడానికి అవకాశముంటుంది. ఇక రోహిత్ ఫామ్ పై మంజ్రేకర్ మాట్లాడుతూ.. అతను ఎదుర్కొంటున్న పరిస్థితి ప్రతి క్రికెటర్ ఒకనొక దశలో ఫేస్ చేయాల్సిందేనని పేర్కొన్నాడు. తాను కూడా గతంలో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నానని పేర్కొన్నాడు. హిట్ మ్యాన్ ప్రస్తుతం ఒత్తిడిలో ఉండటం వల్లనే అలా ఔట్ అవుతున్నాడని వ్యాఖ్యానించాడు. అయితే సాధ్యమైనంత త్వరగా రోహిత్ గాడిలో పడాలని సూచించాడు. టాప్ త్రీలో, అది కూడా ఓపెనర్ గా ఆడుతున్నప్పుడు బాగా రాణించాలన్న ఒత్తిడి ఉంటుందని, దాన్ని ఎలా అధిగమించాలో రోహిత్ కు తెలుసని వ్యాఖ్యానించాడు. మరోవైపు ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ గాడిన పడకపోతే తన కెరీర్ కే ముప్పు వచ్చే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించాడు. రోకో ద్వయంగా పేరుగాంచిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ఫామ్ పై గత కొంతకాలంగా విమర్శలు చెలరేగుతున్నాయి. బ్యాట్ తో సత్తా చాటకుండా, జట్టుకు భారంగా మారరని, రిటైర్మెంట్ పై త్వరగా ఏదో ఒకటి తేల్చాలని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. వీళ్ల కారణంగా యంగ్ ప్లేయర్లకు అవకాశాలు రాకుండా పోతున్నాయని పేర్కొన్నారు. ఏదేమైనా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లాండ్ వన్డే సిరీస్ సువర్ణావకాశంగా లభించింది. అయితే తొలి వన్డే ఇద్దరికి ఉపయోగపడలేదు. ఈ మ్యాచ్ లో మోకాల్లో స్వెల్లింగ్ కారణంగా కోహ్లీ దూరమైతే, కేవలం రెండు పరుగులు మాత్రమే చేసిన రోహిత్ విఫలమయ్యాడు. తను ఫామ్ లో ఉన్నప్పుడు అలవోకగా షాట్లు ఆడే బంతులకే తను ఔటవుతున్నాడు. సాధ్యమైనంత త్వరగా ఈ బలహీతను రోహిత్ అధిగమించాల్సి ఉంటుంది. వన్డే సిరీస్ లోనే రోకో ద్వయం ఫామ్ లోకి వస్తే, రాబోయే మెగాటోర్నీలో భారత్ మరింత శక్తివంతంగా మారతుంది. ఇక వన్డే సిరీస్ లో రెండో మ్యాచ్ ఆదివారం అంటే ఈనెల 9న కటక్ లో జరుగుతుంది. మెగాటోర్నీ ఈనెల 19 నుంచి పాక్ లో స్టార్ట్ అవుతుండగా, 20 నుంచి భారత్ మ్యాచ్ లు దుబాయ్ లో జరుగుతాయి.

# నాగపూర్ వన్డేకు ఇంగ్లాండ్ తుది జట్టు ప్రకటన



## జట్టులో చేరనున్న వెటరన్ స్టార్ జో రూట్

టీ20ల మాదిరిగానే మ్యాచ్ కు ఒకరోజు ముందే తుది జట్టును ప్రకటించే ఆనవాయితీని ఇంగ్లాండ్ జట్టు వన్డేలోనూ పాటించింది. శుక్రవారం నుంచి భారత్ తో నాగపూర్ లో జరిగే తొలి వన్డేకు 24 గంటల ముందే తుది జట్టును ప్రకటించింది. జట్టులో టీ20 సిరీస్ లో ఆడిన ప్లేయర్లే ఉండగా, వెటరన్ స్టార్ జో రూట్ చేరిక మాత్రమే కొత్తగా ఉంది. సౌతాఫ్రికాలో జరుగుతున్న ఎస్ఏటీ20 లీగ్ లో పార్ల్ రాయల్స్ తరపున పాల్గొని నేరుగా అక్కడి నుంచి ఇండియాకు రూట్ చేరుకున్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత తొలిసారి ఇంగ్లాండ్ తరపున రూట్ బరిలోకి దిగనున్నాడు. 5 టీ20ల సిరీస్ లో ఇంగ్లాండ్ 4-1తో ఓడిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఆ విషయాన్ని మనసులో నుంచి తీసేసి, వన్డేల్లోనూ అగ్రెసివ్ గా ఆడుతామని ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ పేర్కొన్నాడు. భారత కుర్రాళ్ల దాటికి ఇంగ్లాండ్ కేవలం ఒక్క మ్యాచ్ లోనే విజయం సాధించింది. ఇంగ్లాండ్ టెస్టు జట్టు హెడ్ కోచ్ గా బాధ్యతలు చేపట్టి, బజ్ బాల్ ఆటతో ప్రకంపనలు రేపిన న్యూజిలాండ్ బ్రెండన్ మెకల్లమ్ కు ఇంగ్లాండ్ జట్టు వైట్ బాల్ హెడ్ కోచ్ గా తొలి సిరీస్ లోనే చుక్కెదురైంది. భారత్ తో జరిగిన సిరీస్ ను ఓడిపోవడం సెట్ బ్యాకే. సాధ్యమైనంత త్వరగా దీన్ని మర్చిపోయి వన్డే సిరీస్ లో సత్తా చాటాలని భావిస్తున్నాడు. ఇక అనుభవజ్ఞుడైన జో రూట్ తిరిగి రావడం ఇంగ్లాండ్ కు వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లు అయింది. ఇక వన్డేల్లోనూ దూకుడుగా ఆడి, ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెడుతామని పేర్కొన్నాడు. వన్డేల్లో ప్రత్యర్థులు భారీ భాగస్వామ్యాలు నెలకొల్పకుండు, వరుస విరామాల్లో వికెట్లు తీయడానికి వ్యూహాలు రచించామని, వాటిని అమల్లో పెట్టాల్సి ఉందని పేర్కొన్నాడు. భారత్ తో జరిగిన టీ20 సిరీస్ మాదిరిగానే వన్డే సిరీస్ లో ఇంగ్లాండ్ కూర్పు ఉండబోతోంది. మూడో నెంబర్లో జో రూట్ ఆడటం, బట్లర్ స్థానం మార్పు మాత్రమే కీలకాంశాలుగా ఉన్నాయి. ఓపెనర్లుగా బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ బరిలోకి దిగుతారు. వన్ డౌన్ లో జో రూల్, మిడిలార్డర్లో వరుసగా హారీ బ్రూక్, జోస్ బట్లర్ ఆడతారు. ఆల్ రౌండర్ల కోటాలో లియామ్ లివింగ్ స్టన్, జాకబ్ బెతెల్ బరిలోకి దిగుతారు. పేసర్లుగా బ్రైడెన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, సాఖిబ్ మహ్మూద్ ఆడతారు. జట్టులో ఏకైక స్పిన్నర్ గా ఆదిల్ రషీద్ బరిలోకి దిగుతాడు. ఈనెల 6న నాగపూర్ , 9న కటక్, 12న అహ్మదాబాద్ లో వరుసగా మూడు వన్డేలు జరగనున్నాయి. ఈ సిరీస్ కు భారత్ తరపున రోహిత్ శర్మ నాయకత్వం వహించనున్నాడు. విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, శుభమాన్ గిల్, శ్రేయస్ అయ్యర్ లాంటి చాలామంది ఆటగాళ్లు వన్డే జట్టుతో చేరారు. టీ20 జట్టుతో పోలిస్తే వన్డే జట్టులో దాదాపు 6,7 మంది ప్లేయర్లు కొత్తగా బరిలోకి దిగుతారు.



# విజయ్‌దేవరకొండ, రష్మిక బ్రేకప్



గత కొన్నేళ్లుగా హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మికల మధ్య ఎఫైర్ నడుస్తుందనే రూమార్స్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు తమ మధ్య ఎలాంటి బంధం లేదని విజయ్ దేవరకొండ , రష్మిక క్లారిటీ ఇస్తునే ఉన్నారు. అయినప్పటికీ వీరిపై ఇలాంటి వార్తలు వస్తునే ఉన్నాయి. ఆ మధ్య విజయ్ దేవరకొండ , రష్మిక ఇద్దరూ వేర్వేరుగా ఒకే ఇంట్లో ఉంటున్న ఫొటోలను తమ సోషల్ మీడియాల్లో పోస్టు చేశారు. విజయ్ దేవరకొండ ఒక ఫోటో దిగిన బ్యాక్‌గ్రౌండ్‌లోనే .. రష్మిక కూడా ఫొటో దిగింది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న పిట్టగోడ రెండూ సేమ్ టు సేమ్. దీంతో వీరిద్దరు ఒకే ఇంట్లో ఉంటున్నట్టు నిర్ధారించుకున్నారు. రష్మిక తన అసిస్టెంట్ వివాహం కోసం హైదరాబాద్‌కు రావడం జరిగింది. అసిస్టెంట్ పెళ్లికి హాజరైన తర రష్మిక,విజయ్ దేవరకొండ ఇంటికి వెళ్లినట్టు తెలుస్తోంది. ఆ సమయంలో రష్మిక తీసుకున్న ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో అందరు ఒక్కసారి షాక్‌కు గురైయ్యారు.విజయ్ ఇంట్లోనే రష్మిక ఉందని నెటిజన్లు కన్ఫర్మ్ చేసేశారు. రష్మిక, విజయ్ ఓ రెస్టారెంట్‌లో బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ కనిపించారు. దీంతో మరోసారి వీరిద్దరి రిలేషన్‌షిప్ గురించి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే రష్మిక, విజయ్ దేవరకొండల మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయనే చర్చ ఇండస్ట్రీలో సాగుతోంది. దీనికి కారణం కూడా లేకపోలేదు. రష్మిక ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ చేసింది. ఆ పోస్ట్‌లో నేను దయను దానితో వచ్చే ప్రతిదాన్ని ఎంచుకుంటాను. మనమందరం ఒకరికొకరు తోడుగా ఉందాం అంటూ చెప్పుకొచ్చింది. రష్మిక కాలుకు ఇటీవల గాయం అయింది. ఇటువంటి సమయంలో విజయ్ దేవరకొండ ఆమె పక్కన లేకపోవడంతోనే రష్మిక ఇలాంటి పోస్ట్ చేసిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

# తండేల్ రికార్డుల మోత

అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం



'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది 'తండేల్' కథ. ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. దీంతో సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. చివర 20 నిమిషాలు సినిమా మరో లేవల్లో ఉందని ప్రేక్షకులు అంటున్నారు. చందు మొండేటి సినిమాను తన దర్వకత్వంతో కట్టిపడేశాడు. ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు అని ప్రశంసలు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుంది. మరోవైపు కలెక్షన్లలో కూడా 'తండేల్' సత్తా చాటింది. 'తండేల్' సినిమాకు తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 21.27 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో సినిమా విడుదలైనప్పటికీ తెలుగులోనే అత్యధికంగా వసూళు సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా 'తండేల్' రికార్డ్ క్రియేట్ చేసింది. అంతేకాకుండా ఫిబ్రవరిలో విడుదలైన తెలుగు సినిమాల్లో ఇంత భారీ ఓపెనింగ్ మరే ఏ సినిమా సాధించలేదు. దీంతో అరుదైన ఘనత సాధించిన సినిమాగా తండేల్ నిలిచింది. సినిమా పాజిటివ్ రివ్యూస్ రావడంతో వీకెండ్‌లో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# టైటిక్ కోసం రాజమౌళి కసరత్తు



మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' చిత్రం షూటింగ్ సైలెంట్‌గా మొదలైంది. ఇప్పటికే మహేష్ బాబు, ప్రియాంకా చోప్రాలపై ఓ కీలకమైన సన్నివేశాన్ని 5 రోజులపాటు అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్ లో తీర్చిదిద్దారు. తదుపరి షెడ్యూల్ కూడా త్వరలోనే మొదలు కానుంది. ఈ సినిమాలోని ఓ కీలకమైన పాత్రలో నానా పటేకర్ కనిపించబోతున్నారని టాక్. ఆయనపై కూడా లుక్ టెస్ట్ నిర్వహించారని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో మహేష్ తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యం ఉందట. ఆ పాత్ర కోసం ఎవరిని ఎంచుకొంటారా? అనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. నానా పటేకర్‌ని తీసుకొంది మహేష్ తండ్రి పాత్ర కోసమా? కాదా? అనేది తెలియాల్సి ఉంది. మరో పక్క ఈ సినిమా టైటిల్ కోసం రాజమౌళి అన్వేషణ మొదలైంది. 'మహారాజ్' , 'గరుడ' అనే టైటిల్స్ ఈ సినిమా కోసం పరిశీలించారని టాక్ నడిచింది. ఇవి రెండూ ఇప్పుడు ఓల్డ్ టైటిళ్లు అయిపోయాయి. కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా 'జనరేషన్' అనే అర్థం వచ్చేలా ఓ పాన్ వరల్డ్ టైటిల్ కోసం అన్వేషిస్తున్నారని తెలుస్తోంది. ఈ కథకు తరతరాల లింక్ ఉంది. అందుకే అలాంటి టైటిల్ యాప్ట్ అని భావిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఏ విషయాన్నీ రాజమౌళి బయటకు రానివ్వడం లేదు. ప్రియాంక చోప్రాని ఎంచుకున్న సంగతి కూడా అధికారికంగా ప్రకటించలేదు. మీడియాలో ఎన్ని కథనాలు వచ్చిన రాజమౌళి అండ్ కో నుంచి ఎలాంటి స్పందన లేదు.

# ఓటీటీలో అప్సరరాణి అడ్వెంచర్ థ్రిల్లర్!

ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పై అడ్వెంచర్ థ్రిల్లర్ సినిమాలకి ఒక రేంజ్ లో క్రేజ్ ఉంది. ఈ జోనర్ లో రూపొందిన ఒక సినిమా ఈ రోజునే 'అమెజాన్ ప్రైమ్'లో అడుగుపెట్టింది... ఆ సినిమా పేరే 'తలకోన'. టైటిల్ వినగానే ఇది ఫారెస్టు నేపథ్యంలో సాగే కంటెంట్ అనే విషయం అర్థమవుతోంది. అప్సరరాణి గ్లామర్ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తుందనే విషయం స్పష్టమవుతోంది.

క్రితం ఏడాది మార్చి 29వ తేదీన ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేశారు. దేవర శ్రీధర్ రెడ్డి నిర్మించిన ఈ సినిమాకి, సుభాశ్ ఆనంద్ సంగీతాన్ని సమకూర్చాడు. ఇతర ముఖ్యమైన పాత్రలలో అజయ్ ఘోష్, అశోక్ కుమార్, విజయ్ రంగరాజు కనిపించనున్నారు. అలాంటి ఈ సినిమా, 99 రూపాయల రెంటల్ చార్జెస్ ను చెల్లించి చూసేలా అందుబాటులోకి వచ్చింది.

కథ విషయానికి వస్తే... సారా ( అప్సరరాణి) తాను అనుకున్నది సాధించడంతో, ఆ సక్సెస్ ను సెలబ్రేట్ చేసుకోవడానికి ఫారెస్టు ఏరియాలోని రిసార్ట్స్ కి వెళుతుంది. అక్కడ ఒక వ్యక్తితో ఆమెకి గొడవ జరుగుతుంది. అతను డబ్బు, పలుకుబడి ఉన్న ఒక పెద్ద మనిషి కొడుకు. అందువలన అతను 'సారా'ను వెంటాడటం మొదలు పెడతాడు. ఆ అడవి నుంచి... అతని బారి నుంచి ఆమె బయటపడుతుందా లేదా? అనేది ఆసక్తికరం.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com